# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 14 మే, 2025 | పేజీలు :8


## ఇసుక పర్మిషన్లలో అధికారుల నిర్లక్ష్యం వీడాలి

### ఎఐటియుసి సిరిసిల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇసుక మొరానికి ప్రతిరోజు పర్మిషన్ ఇవ్వాలని సిరిసిల్లలో దరఖాస్తులు ఇచ్చినప్పటికి ఎలాంటి స్పందన లేదని, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఏఐటియూసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అన్నారు. మంగళవారం ఏఐటియూసి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. సిమెంట్, సలాక రేట్లు పెరగడం మూలంగా కార్మికులకు పని దొరకడం లేదని, సిమెంట్ బస్తా ఒకటికి 50 రూ.లు క్వింటాళుకు 200 నుండి 300 రూ.ల వరకు ధరలు పెరగడం మూలంగా సామాన్యులు ఇల్లు కట్టుకోవాలని స్థితిలో ఉన్నారని,వీటి ద్వారా కార్మికులకు పని దొరడం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సిమెంట్, సలాక దుకాణా దారులకు మేలు చేసేలా రేట్లు పెంచి చిన్న స్థాయి వారు ఇండ్లు నిర్మించుకునే పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నాయకులు మీసం లక్ష్మ ణ్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

### జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకోవడంతో పాటు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని, రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిసివో మనోజ్, తహశీల్దార్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

**మల్లాపూర్..**

తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి వెంటనే రైతుల వివరాలను నమోదు చేసుకుని జాప్యం లేకుండా సకాలంలో ధాన్యం డబ్బులు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ నిర్వహకులకు సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని సాతారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివరాలు ట్యాబులలో ఎంట్రీ చేయాలని రైతులకు ఎవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్, డిఎస్వో జితేందర్ రెడ్డి, డిఎం జితేందర్, తహశీల్దార్ వీర్ సింగ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, ఐకెపి ఎపిఎం దేవరాజు, సిసి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేసారు... నిధులెక్కడ?

## ఈ హాస్టల్‌కు మోక్షం లేదా?

### శిథిలావస్థకు చేరిన వసతి గృహం



**ప్రజాపక్షం / నందిపేట్ :** యాభై ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహం ఎప్పుడు కూలుతుందో తెలియదు... బంగారు తెలంగాణ ఇదేనా... ప్రభుత్వం పట్టించుకోదా తన ఆవేదన శాసనసభ సమావేశాలలో బాధతో అసెంబ్లీ స్పీకర్, సిఎంకు వ్యక్తం చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవేదన ఫైల్‌కే పరిమితమైంది. రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. కానీ ఇంతవరకు నిధుల జాడలేదు. పనులమాట దేవుడెరుగు. ఒక వైపు విద్యార్థుల ఎదురుచూపు మరోవైపు హాస్టల్‌కు ఏమవుతుందోనన్న ఆందోళనకు అర్థం లేకుండా పోయింది. అది యాభై ఏళ్ల క్రితం నిర్మించిన బాలుర వసతి గృహం.. అప్పట్లో జిల్లాలో నిర్మించిన పది వసతి గృహాలల్లో ఇది ఒకటి. ఈ వసతి గృహం శిథిలావస్తకు చేరిందని, కూల్చివేయాలని ఇంజనీరింగ్ అధికారులు పదేళ్ల క్రితం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అయినా ప్రభుత్వంలో కదలిక రాలేదు. అదే వసతి గృహంలో నేటికి బిక్కు బిక్కు మంటు విద్యార్థులు చదువులు సాగిస్తున్న వైనం నందిపేట్ మండలంలోని అయిలాపూర్‌లో కనిపిస్తుంది. అయిలాపూర్ గ్రామంలో గత యాభై ఏళ్ళు క్రితం గాంధీ స్మారక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని నిర్మించారు. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి జలగం వెంగల్‌రావు దీనిని 1974 అక్టోబర్ 4న ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లాలో నిర్మించిన పది వసతి గృహాలలో ఇది ఒకటి. ఈ వసతి గృహంలో చదువుకున్న వేలాది మంది విద్యార్థుల్లో ఇంజనీర్లు, డాక్టర్లు, వివిధ రంగాలలో పట్టభద్రులు ఉన్నారు. ప్రస్తుతం శిథిలావస్తకు చేరుకున్నా దీనిని పట్టించుకునే వారు కరువయ్యారు. భవనం పిల్లర్లు సిమెంటు రాలిపోయి తుప్పుపట్టిన సలాకాలు తేలాయి. వర్షాకాలం స్లాబ్ లీకేజీ అయి పడుకొనే గదులు జలమయం అవుతాయి. ఎప్పుడు కూలుతుందో తెలియదు. అయినా విద్యార్తులు బిక్కు బిక్కుమంటు పడుకుంటారు. ఈ విషయం గురించి కొత్తగా బిజెపి పార్టీ నుంచి ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచిన పైడి రాకేష్ రెడ్డి దృష్టికి స్తానిక నాయకులు తీసుకుపోయారు. ఆయన స్పందించి వసతి గృహాన్ని తనికీ చేశారు. ఆ దృశ్యం చూసి కళ్ళు చెమర్చాయి. బంగారు తెలంగాణ ఇదేనా అని బాధపడ్డారు. కొత్తగా ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి శాసనసభ సమావేశాలలో తన బాధను స్పీకర్‌కు, ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తెచ్చారు. తన బాధను వెళ్లగక్కారు. వెంటనే నిధులు మంజూరు చేయించాలని చిన్నపిల్లల జీవితాలు కాపాడాలని కోరారు. ఈ సంఘటన అందరి హృదయాలను కలిచివేసింది. రెండురోజులకే జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి నివేదికను ప్రభుత్వానికి పంపారు. అంతే నిధుల జాడలేదు... కనీసం ఫైల్ ఎక్కడుందో తెలియదు. దాదాపు సంవత్సరం గడిచినా అధికారులు, ప్రభుత్వంలో కదలికలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారైంది. ఇలాంటి స్థితిలో ఒకవేళ అనుకోకుండా భవనం కూలి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యులు. అందుకే ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలి... అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పట్టించుకోదా... రోడ్లకు, నదుల ప్రక్షాళనకు, ఇచ్చిన హామీలకు కోట్లాదిరూపాయలు ఖర్చుచేస్తుందే, భావి భారత పౌరుల పట్ల చిన్న చూపు.. విద్యార్తుల పట్ల నిర్లక్ష్య ధోరణి చూపడం భావ్యమా ఆలోచించాలి...



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

### వాతావరణం సరిగ్గా లేనందున కొనుగోలు చేసిన వడ్లను లారీలలో త్వరగా పంపించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మోర్తాడ్ పీపీసీ తిమ్మాపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. వాతావరణం సరిగ్గా లేనందున కొనుగోలు చేసిన వడ్లను లారీలలో త్వరగా పంపించాలని, రైస్ మిల్‌కు పంపిన వడ్లను కూడా త్వరగా అన్‌లోడింగ్ చేయించాలని కలెక్టర్‌ను సహకార సంఘం ఛైర్మన్ అశోక్ రెడ్డి కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా సివిల్ సప్లయ్ డిఎం. సివిల్ సప్లయ్ డిఎస్ఓ, ఆర్డీవో, మోర్తాడ్ తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ సుజాత, సంఘం ఛైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ మంజులలు ఉన్నారు.

## కన్న కొడుకును కడతేర్చిన కసాయి తల్లి

### ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కన్న కొడుకును మంగళారపు అరుష్(5)ను చంపి కసాయి తల్లిగా మారిన సంఘటన సిరిసిల్ల సుభాష్ నగర్‌లో చోటుచేసుకుంది. నిందితురాలు మంగళారపు మాధవి భర్త మంగళారపు లక్ష్మి నారాయణ అనారోగ్యంతో గత నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందాడని, సామల కిషన్(రుషి)తో పరిచయం ఏర్పరచుకుని మాధవి అక్రమ సంబంధం పెట్టుకుని సహజీవనం చేస్తుందని, అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని అరుష్‌ను విచక్షణరహితంగా కొట్టి సామల కిషన్‌తో కలిసి చంపారని నిందితురాలి మామ నారాయణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరిసిల్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### గోపులాపూర్‌లో ఆర్‌డిఒ మధుసూదన్ వెల్లడి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, బుగ్గారం తహసీల్దార్ మాజీద్, ధర్మపురి తహసీల్దార్ కృష్ణ చైతన్య లు సూచించారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, గోపులాపూర్ గ్రామల్లో తహసీల్దార్లు కృష్ణ చైతన్య, మాజీద్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్ గోపులాపూర్ సధస్సులో పాల్గొన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద బుగ్గారం మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మధుసూదన్ కోరారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును తహసీల్దర్లు మాజీద్ తో కలిసి గోపులాపూర్ లో ఆర్డీఓ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను నేడు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని మధుసూదన్ సూచించారు. ఈ సదస్సులో ధర్మపురి, బుగ్గారం తహసీల్దార్లు మాజీద్, కృష్ణ చైతన్య,రెవిన్యూ అధికారులు డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, బుగ్గారం ఆర్ ఐ బాపురెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు సిద్ధం సతీష్ కుమార్, అమీర్, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారం, బల్గురి రామారావు, గంగాధర్, రాజశేఖర్, మదన్, విజయ్, పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా ఉందని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్దిదారులకు చెందిన 5,07,500 రూ.ల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం లబ్దిదారులకు నర్సింగరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15నెలలో రాష్ట్రంలో ఏ జిల్లాలో ఇవ్వనంతగా జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మూడు కోట్ల రూపాయల విలువ గల చెక్కులను మంజూరు చేయించి లబ్దిదారులకు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా ఇబ్రహీంపట్నం మండలంలో ఇప్పటివరకు 51లక్ష రూ.లు విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందించినట్లు నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, నాయకులు నేరేళ్ల దేవేందర్, పోన్‌కంటి వెంకట్, వాల్గొట్ నరేష్, వెల్ముల శ్రీనివాస్ రావు, పెంట లింబాద్రి, బండి రాజేష్, నల్ల రమేష్, బూస రాజేశ్వర్, భాషా శ్రావణ్, ముక్కెర గోపాల్ , లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** 2025 ఎంట్రెన్స్ పరీక్ష జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆరు పరీక్షా కేంద్రాలు, కోరుట్ల పట్టణంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో మంగళవారం నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలియజేశారు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంలో 2190 విద్యార్థులకు గాను 2085 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 95.2 శాతం హాజరయ్యారని తెలిపారు. దాంతోపాటుగా కోరుట్ల పట్టణం కేంద్రంలో ఐదు పరీక్ష కేంద్రాలలో 1330 విద్యార్థులకు గాను 1253 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని కోరుట్ల పట్టణంలో 94.21 శాతం హాజరయ్యారని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అరిగల అశోక్ తెలియజేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మొత్తం పాలీసెట్ పరీక్షకు అలర్ట్ అయిన విద్యార్థుల సంఖ్య 3520 కి గాను 3338 మంది విద్యార్థులు హాజరై 94.8% గాను పరీక్షకు హాజరయ్యారని ప్రొఫెసర్ అరిగేలా అశోక్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో సహా కోఆర్డినేటర్ గా సమన్వయకర్తగా డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్, అసిస్టెంట్ సమన్వయకర్తగా డాక్టర్ పడాల తిరుపతి, ప్రతీక రూట్ అధికారులుగా డాక్టర్ జి చంద్రయ్య, డాక్టర్ కోలగాని మహేష్, ఎస్ కె ఎన్ ఆర్ పరీక్ష కేంద్రంలో పరిశీలకులుగా డాక్టర్ ఆర్ దశరథం విధులు నిర్వహించారు. వీరితోపాటు టెక్నికల్ సాంకేతిక విభాగంలో ఎం గణేష్ ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణలో పాల్గొన్న అధికార గణాంకానికి ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, అడిషనల్ కలెక్టర్స్, కలెక్టరేట్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, ఆరోగ్యశాఖ , విద్యుత్ శాఖ,విద్యాశాఖ, మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కోరుట్ల పట్టణ రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విజయమోహన్ కు పాలీసెట్ అధికార సిబ్బందికి జగిత్యాల జిల్లా లో విధులు నిర్వహించిన రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ సిహెచ్ యాదయ్యకి వివిధ పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లకు జాయింట్ చీఫ్ సూపర్నర్లకు అడిషనల్ చీఫ్ సూపర్డెంట్ లకు రూట్ ఆఫీసర్లకు ప్రొఫెసర్ అరిగేలా అశోక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని అర్హులైన మైనార్టీ విద్యార్థులు మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో చేరాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. మైనార్టీ సంక్షేమ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబందించిన పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆ విద్యాసంస్థ బాధ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడలో మైనార్టీ గురుకుల సంక్షేమ విద్యాసంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆయా విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు తరగతులు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ విద్యాసంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి 60సీట్లు(మైనార్టీ పిల్లలకు) ఉన్నాయని, 6 నుండి 8వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ చేస్తారని పేర్కొన్నారు. సిరిసిల్ల విద్యాసంస్థలో ఇంటర్ ఫస్టియర్ ఎంపిసి, బైపిసిలో కలిపి మొత్తం 80 సీట్లు కలవని, వేములవాడలోని విద్యాసంస్థల ఎంఎల్‌టి (మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్) 30 డెయిరి టెక్నాలజీ కోర్సులో 40 సీట్లు ఉన్నాయని వివరించారు. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్‌నెంబర్లు 799505 7908,7331170865, జిల్లాలోని అర్హులైన విద్యార్థులందరూ అడ్మిషన్ పొందాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల విద్యాసంస్థల జిల్లా ఇంచార్జీ భారతి, ఆయా విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు లక్ష్మి నారాయణ, ఫాతిమా పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సన్మానం



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలోని మోహినికుంట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వీరితో పాటు పాటు ఇంటర్ ఎంసెట్ స్టేట్ 5000ర్యాంక్ సాధించిన బిల్లం సాయి చరణ్యకు మంగళవారం ముస్తాబాద్ మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మోహినికుంట మాజీ సర్పంచ్ కల్వకుంట్ల వనజ, ఉప సర్పంచ్ నారాయణోజు సంధ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయులు శోభా, బాపురెడ్డి, లక్ష్మ ణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ టెంపుల్ అభివృద్ధిపై రాజుకుంటున్న రాజకీయ రగడ



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధిపై రాజకీయ పార్టీలు మేమంటే ఏమని రగడ సృష్టిస్తున్నాయి. కేసీఆర్ రాజన్న గుడిని అభివృద్ధి చేస్తామని చెప్పి పదేళ్లు మోసం చేశారు.ఎక్కడి గొంగళి అక్కడే ఉందని పైగా వేములవాడ కు వచ్చి ఏటా 100 కోట్లతో డెవలప్ చేస్తామని మోసం చేశారని, బీజేపీ కేంద్రం లో అధికారంలో వచ్చి 11 ఏళ్లు అవుతున్నా. ఒక్క రూపాయి గుడికి ఇవ్వలేదు, పైగా నరేంద్రమోడీ వచ్చిన అది రాజకీయం లబ్ది కోసం మాత్రమే వచ్చారని.ఇన్నాళ్లు రాజన్న గుడి డెవలప్ కోసం ఏనాడు కూడా ఒక్క ధర్నా చేయని నాయకులు అభివృద్ధి చేస్తామని అంటే అడ్డుకోవడం ఏమిటని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. రాజన్న దేవాలయం ఎవరి సొత్తు కాదని భక్తులందరి ఆరాధ్య దైవం అని, భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆలయ విస్తరణ పనులను చేపడుతున్నట్లు మాకు సమాచారం ఉందని, అంత గోప్యంగా ఆలయ విస్తరణ పనులు చేపట్టడానికి గల కారణాలను బహిరంగంగా వెల్లడించాలని, మౌలిక వసతులు కల్పించకుండా రాజన్న ఆలయాన్ని మూసివేస్తామని ప్రకటించడం ఏమిటని బిజెపి నాయకులు, రాజన్న ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ప్రశ్నించారు.

# మహిళ అదృశ్యం.. కేసు నమోదు



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రా మంలో కనకట్ల శిరీష అనే మహిళ కనిపించకుండా పోయినట్లు ఆమె తండ్రి పిల్లిబాబు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఇంచార్జి ఎస్‌ఐ స్వాతి తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 10న రాత్రి 7 గంటల ప్రాంతంలో కనపట్ల శిరీష, అల్లుడు మహేష్ డబ్బుల విషయంలో చిన్న గొడవ జరిగిందని, మరుసటి రోజు ఉదయం 11 గంటలకు ఉప్పరమల్యాల బస్టాండులో నిలబడి ఉన్న శిరీషను తండ్రి బాబు, భర్త ఆమెను చూసి ఎటువెళ్తున్నావని అడిగితే గంగాధర వెళ్లి సామాను కొనుక్కొని వస్తానని చెప్పింది. గంగాధర వెళ్లిన శిరీష మళ్లీ తిరిగి రాలేదు అని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. శిరీష వెళ్లేటప్పుడు గోదుమ రంగు టాప్, ఎరుపు రంగు చున్ని, ప్యాంటు ధరించినట్లు తెలిపారు. ఆమె 5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగు చర్మం కలిగి ఉంటుందని తెలిపారు. ఆమె సమాచారం కోసం బంధువులందరికీ ఫోన్లు చేసినా ఆచూకీ లభించలేదన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం 13వ మహాసభ ముస్తాబాద్ పోతుగల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటి వేణు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ గుంటి వేణు డిమాండ్ చేశారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విదానాలు అవలంభిస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుండి 29 కార్మిక చట్టాలను విడదీసి, నాలుగు లేబర్ కోడ్ లుగా చేశారని అన్నారు. కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పోరేట్లకు ఊడిగం చేస్తుందని అన్నారు. కార్మిక వర్గాన్ని కార్పోరేటుకు కట్టబానిసలుగా తయారు చేయాలని బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, సిపిఐ మండల కార్యదర్శి విద్యా నర్సన్న, సిపిఐ నాయకుడు అనవేని భూదన్న, నీరెడ్డి ఎల్లం, అనలేని రాజు, యామ మల్లన్న, గీత వెంకటేష్, కుర్ర రాజు, పరశురాములు, అనంత రాజు, కుమ్మరి కనుకయ్య, రాగం రాజు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల చేయాలి

### పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు జార్జిరెడ్డి




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామనీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ద్వారా ప్రకటించిన ముఖ్యమంత్రి మాట నిలుపుకోవాలనీ, తక్షణమే బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల చేయాలని పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జార్జి రెడ్డి, డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో జరిగిన జనరల్ బాడి సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం సకాలంలో విడుదల చేయని కారణంగా పరీక్షల నిర్వహణలో తీవ్ర గందరగోళం ఏర్పడిందని, పరీక్షల విషయంలో విద్యార్థులను అయోమయంనకు గురి చేసిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం చేయాలని, రాష్ట్రంలో రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు సుమారురూ.7500 కోట్లు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే విడుదలచేసివిద్యార్థులనుఆదుకోవాలని కోరారు. **పిడిఎస్‌యు పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక :** జిల్లా అధ్యక్షులుగా రత్న నరేష్, కార్యదర్శి శివ కేశవ, కోశాధికారి రాజు, సభ్యులుగా అనిల్, మమత, శ్యామ్ సుందర్, లక్ష్మ ణ్,అజయ్, ఇమ్రాన్, భవాని, రేష్మ, అశ్విత , హరీష్ చారి, తేజ లతో కూడిన నూతన కమిటీతో రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పెద్ద పల్లి జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, విద్యార్థుల అన్ని రకాల సమస్యలు పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని, విద్యార్థి అమరవీల స్ఫూర్తితో పి డి ఎస్ యు విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు పెద్ద పల్లి జిల్లా నాయకులు తేజ, రాకేష్, మమత, అజయ్, లక్ష్మ ణ్, శ్యామ్, భవాని, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు వడదెబ్బపై అవగాహన



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని గండ్రవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరు చెరువు వద్ద పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ వడదెబ్బపై ఆరోగ్య అవగాహన కల్పించారు. ఉపాధిహామీ కూలీలు, వ్యవసాయ కూలీలు వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి రోజు 15 గ్లాసుల మంచి నీళ్లు త్రాగాలని, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, ద్రవ పధార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఎండలేని సమయంలో పనులు చేసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిచ్చి మాంసం, మం దు, మత్తు పధార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని అందరికీ పంపి ణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ సదానందం, ఆశాకార్యకర్త తదితరులున్నారు.

## పిహెచ్‌సిలో సాధారణ ప్రసవం

### సంపూర్ణ ఆరోగ్యంగా తల్లీ బిడ్డ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్ మంగళవారం తెల్లవారుజామున ఓ మహిళకు సాధారణ ప్రసవం చేశారు. ఈ సంధర్బంగా మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన మాతంగి సునీతకు మంగళవారం తెల్లవారుజామున 2.17 గంటల ప్రాంతంలో పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో పురిటి నొప్పులతో ఉన్న సునీతను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ వైద్య సిబ్బంది మహిళకు సాధారణ ప్రసవం చేశారు. ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ అనిల్, ఏఎన్ఎంలు శ్రీవాణి, స్వర్ణ, ఆశ స్వరూప తదితరులున్నారు.

## మున్నూరు కాపులు రాజకీయ శక్తిగా ఎదగాలి

### మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్



**ప్రజాపక్షం/గంగాధర:**తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ అన్నారు. మంగళవారం గంగాధర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించిన సమగ్రకుటుంబ సర్వేలో సుమారు 28 లక్షల మున్నూరుకాపులతో 18 శాతంతో బిసిల్లో మొదటిస్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో 13.5 శాతంగా పేర్కొందన్నారు. మొదటిస్థానంలో ఉన్న మున్నూరుకాపులను ఐదవ స్థానంలో ఉన్నట్లు చూపించిందని పేర్కొన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు నిధులు కేటాయించిన అప్పటి ప్రభుత్వం మున్నూరుకాపులకు ఒక్క రూపాయి కేటాయించలేదని దుయ్యట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొసైటీని మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో గ్రామస్థాయి నుంచి మున్నూరుకాపు సంఘాలను బలోపేతం చేయడంతో పాటు గ్రామకమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు పూర్తి చేసి రాష్ట్ర కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. మున్నూరు కాపుల బలాన్ని చాటడం ద్వారా మున్నూరు కాపు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసేలా, దానికి నిధులు కేటాయించేలా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ మడ్లపల్లి శ్రీనివాస్, సంఘం రామడుగు మండల అధ్యక్షుడు పూదరి తిరుపతి, టిఎంకె జేయు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల బుచ్చిరాములు, మాజీ జడ్పిటిసి సత్తు కనుకయ్య, సంఘం సభ్యులు మడ్లపల్లి గంగాధర్, మాడిశెట్టి జనార్దన్, అమిరిశెట్టి భూంరెడ్డి, గంట కిషన్, చిందం రమేష్, ఆకుల అంజయ్య, జారతి సత్తయ్య, సామంతుల శ్రీనివాస్, దొడ్ల ఎల్లారెడ్డి, చిరుత శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులున్నారు.

## మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :**నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో మట్టిని తరలిస్తున్న లారీలను సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. నారాయణపూర్ గ్రామ శివారులోని శనిగకుంట నుండి మట్టిని తరలించేందుకు సుల్తానాబాద్ కు చెందిన పలువురు ఇటుక బట్టి వ్యాపారులు పెద్దపెల్లి కలెక్టర్ కార్యాలయం నుండి అనుమతులు పొందారు. సుల్తాన్ బాదుకు చెందిన పలువురు ఇటుక పట్టి వ్యాపారులు శనిగకుంట నుండి 105 ట్రిప్పులు తరలించేందుకుగాను ట్రిప్పుకు 2700 చొప్పున ప్రభుత్వానికి రాయితీ చెల్లించి సోమవారం నుండి మట్టి తరలింపును ప్రారంభించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో మట్టిని తరలించడం వలన గ్రామాలలోని అంతర్గత రోడ్లు ధ్వంసం అవుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి మట్టిని తరలిస్తున్న లారీలను మంగళవారం రోజు అడ్డుకున్నారు. పలువురు రైతులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ అధికారులు బట్టి వ్యాపారులకు అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉంది అని అన్నారు. క్యూబిక్ మీటర్లలో మట్టి తవ్వకానికి అనుమతి ఇవ్వాల్సిన అధికారులు ట్రిప్పుల మేరకు హనుమత్ ఇవ్వడం ఆచార్యానికి గురి చేస్తుందని తెలిపారు. లారీలను అడ్డగించిన వారిలో మండల రమేష్, మూల హరీష్, గుడుగుల సతీష్, భానుచందర్, సదానందం, కొమ్మ సదానందం, లతోపాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్మాస్‌పూర్‌లో ఎల్లమ్మ సిద్దోగం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని అల్మాస్ పూర్ గ్రామంలో రేణుకమాత ఎల్లమ్మ సిద్దోగం అత్యంత వైభవోపేతంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. మంగళవారం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ మండలధ్యక్షులు లక్ష్మారెడ్డి,నర్సయ్య,బీఆర్ఎస్ నాయకులు తోట ఆగయ్య, సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, గౌడ సంఘం నాయకులు తదీతరులు పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు అందుకున్నారు.

## రాములోరిని దర్శించుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలో అపరభద్రాద్రిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్ర స్వామిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శేషం వంశీధర చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు.జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండలం మాజీ బిజెపి అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, తడిగొప్పుల రమేష్, మట్ట పవన్ రెడ్డి, కమ్మగోని అజయ్, పుట్ట శ్రీధర్, మామిడి విజయ్ తదితరులున్నారు.

## ఘనంగా సంపత్‌రావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అనంతరం కొత్తపల్లిలోని స్పందన అనాదాశ్రమంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఆర్ఎస్ఎస్ నుంచి ఏబివిపి కార్యకర్తగా పనిచేసి పార్టీలో చేరిన ఆయన బిజెపికి అనేక రకాలుగా సేవలందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్లపు రవి, కొమ్ము అశోక్, అప్పం మధు యాధవ్, మోతె స్వామి, ఇటుకల సర్పపా, తూడి రవిచంద్ర రెడ్డి, మేక సుధాకర్‌రెడ్డి, బచ్చు శివకుమార్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సత్యంకు కృతజ్ఞతలు తెలిపిన వాకర్స్ క్లబ్



**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి మండల కేంద్రంలోని బాలుర పాఠశల కాంపౌండ్ వాల్, వాకర్స్ ట్రాక్ అభివృద్ధికి రూ.18 లక్షల నిధులు మంజూరు చేసినందుకు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తాటిపల్లి అంజయ్య ఆద్వర్యంలో మంగళవారం వాకర్స్ కమిటీ సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వాకింగ్ ట్రాక్ కోసం ఇంకా అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు దండె లింగన్న, దూస రాము, గుర్రం హన్మంతరెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్‌రెడ్డి, చీకట్ల కుమారు, మునిగాల చందు, వల్లాల క్రిష్ణహరి, యెలిగేటి సురేష్, దండె సత్యానంద్, కటకం మల్లిఖార్జున్, గుర్రం మల్లారెడ్డి, చంద్రారెడ్డి, యెలిగేటి నాగరాజు, మొలుమూరి రమేష్, బొల్లం సాంబమూర్తి తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం సందర్శించి కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలుకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఎప్పుడు వడగండ్లు కురుస్తాయో ఎప్పుడు వర్షాలు పడతాయో అని అయోమయంలో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలులో వేగవంతంగా పూర్తి చేస్తున్నమని గొప్పలు చెబుతున్నప్పటికి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం బస్తాలు అలాగే నిలువ ఉంటున్నాయని లారీల కోసం రైతులు ఎదురు చూడాల్సి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఎమ్మెల్యే అన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం తూకం వేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండడం పట్ల ఈ విషయమై డిసివో మనోజ్‌తో ఎమ్మెల్యే సంజయ్ ఫోన్ ద్వారా మాట్లాడి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు త్వరగా జరిపి తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చూడాలని అధికారిని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే సంజయ్ వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దశరథ రెడ్డి, నేమూరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, నాయకులు దొంతుల తుకారాం, చిన్నారెడ్డి, తోకల శేఖర్, బట్టు శేఖర్, ఆరెల్ల రాజగౌడ్, దోమకొండ చిన్న రాజన్న తదితరులు ఉన్నారు.




## ప్రజలకు అందని ద్రాక్షగా ఇసుక



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ప్రభుత్వానికి,అధికారులకు సమన్వయ లోపంతోనే ప్రజలకు అందని ద్రాక్షగా ఇసుక అందుబాటు లేకపోవడం సిగ్గు చేటని సీనియర్ బిజెపి నాయకుడు పొన్నాల తిరుపతిరెడ్డి కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు.ఆయన మీడియా ప్రకటనలో మాట్లాడుతూ అధికారంలో ఉండికూడ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం అవివేకకానికి నిదర్శనమన్నారు. అధికారంలో ఉండి ఇ సుకపై ప్రెస్ మీట్‌పెట్టడమేంటని విచారం వ్యక్తం చేశారు.

## దర్శవలిగుట్ట ముస్తాబు



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలో ప్రతి సంవత్సరం హజ్రత్‌సయ్యద్ అలీషా ఖాదిరి దర్శాల గుట్టపై నిర్వాహకులు షేక్‌అజీజ్ అద్వర్యంలో నిర్వహిస్తున్నారు. దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్టుగా అజీజ్ తెలిపారు.తన స్వగృహం నుండి సింగారం దర్శావలి దర్గా వరకు ఊరెగింపు ఉందని మీడియాకు తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదానం ఉంటుందరి చెప్పారు.విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు.

## నేటి విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** నేడు బుధవారం అడవి శ్రీరాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఓడేడ్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్య విద్యుత్తు లైన్‌కి తగిలే చెట్ల కొమ్మలు తొలగించుటకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఓడేడ్ గ్రామ విద్యుత్‌వినియోగదారులుసహకరించాలని ట్రాన్స్కో ఏఈ సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండల కొత్తగట్టు గ్రామంలో ఓ మహిళ అప్పుల భాధతో మనస్తాపం చెంది వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తగట్టు గ్రామానికి చెందిన తీగల రాజేశ్వరి (55) తన కొడుకు రమేష్‌కు రవళితో 13 సంవత్సరాల క్రితం వివాహం జరిపించింది. వారికి ఇద్దరు కుమారులు రిషి, కృత్విక్ ఉన్నారు. కొంతకాలం తర్వాత బార్యభర్తల మధ్య మనస్పర్థలు వచ్చాయి. బార్య రవళి గ్రామంలో కొంతమంది దగ్గర అప్పు చేసి ఆరు నెలల క్రితం రమేష్‌ను వదిలి వెళ్లింది. అప్పటి నుంచి తల్లి రాజేశ్వరి తన కొడుకు రమేష్, అతని కుమారుల బాగోగులు చూసుకుంటోంది. బార్య చేసిన అప్పులు తీర్చలేక తన తల్లి తాను తరచూ ఇబ్బందులు ఎదర్కొంటున్నట్లు తెలిపారు. కాగా ఈ నెల 12 తన తల్లి తీగల రాజేశ్వరి అమ్మమ్మ గ్రామమైన హుజురాబాద్ మండలం ఇప్పల నర్సింగాపూర్‌కు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లింది. మంగళవారం ఉదయం కొత్తగట్టు శివారులోని కోరెం కార్తీక్ రెడ్డి వ్యవసాయ బావిలో తీగల రాజేశ్వరి శవమై తేలింది. వ్యవసాయ బావిలో మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు రమేష్‌కు సమాచారం అందించారు. రమేష్ గ్రామస్తుల సహాయంతో తీగల రాజేశ్వరి మృతదేహాన్ని బయటకు తీశారు. తన తల్లి రాజేశ్వరి అప్పులు తీర్చలేక మనస్థాపం చెంది కొత్తగట్టు శివారులోని వ్యవసాయబావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుందని తీగల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొనుగోళ్లకు సహకరించిన రైతులకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సుల్తానాబాద్, సుగ్లంపల్లి కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకరించిన రైతులకు సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో బూరుగు సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏ సెంటర్ నుండి ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరాలను వెల్లడించారు. సుల్తానాబాద్ యందు 289 మంది రైతుల వద్ద నుండి 64233 బస్తాలు,25693 క్వింటలు ధాన్యం ను ,సుగ్లంపల్లి కొనుగోలు కేంద్రం నుండి165 మంది రైతుల వద్ద 27888 బస్తాలు 11155.20 క్వింటాలు ధాన్యంను కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రంలను విజయవంతంగా ముగించామని తెలిపారు. ఇందుకు సహకరించిన రైతులకు హమాలిలకు నిర్వాహకులకు మార్కెటింగ్ ఉద్యోగులకు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు ప్రభుత్వ జిల్లా అధికారులకు సహకార,పౌర సరఫరాల శాఖ అధికారులకు ప్రజా ప్రతినిధులకు చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సీఈవో బూరుగు సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓడేడ్‌లో డ్రైనేజీ పూడికతీత పనులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు పంచాయితీ పరిధిలోని పలు వీధుల్లో డ్రైనేజీ పూడిక తీత పనులను మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ గ్రామపంచాయతీ సిబ్బందిచే పనులు చేయించారు.గ్రామంలో కొన్ని వీధుల్లో డ్రైనేజీ ఉడుకతీత పేరుకుపోవడంతో అవార్డు ప్రజలకు అనారోగ్య సమస్య తలెత్తకుండా ఉండేందుకు సమస్యలు లేకుండా చేయడానికి డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. అలాగే వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వారు వివరించారు. పంచాయతీ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ డ్రైనేజీలలో చెత్తాచెదారం, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాల్సిన బాధ్యత స్థానిక ప్రజలపై ఉందన్నారు. చెత్త వేయడం వల్ల డ్రైనేజీ నిండిపోయి మురుగునీరు ఎక్కడి అక్కడే ఉంటుందని తద్వారా రోగాలు వస్తాయన్నారు. పారిశుధ్య రహిత గ్రామంగా మార్చేందుకు గ్రామస్తులందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అక్షరాస్యతను పెంపొందించాలి

### మండల విద్యాధికారిణి

**ప్రజాపక్షం / ధర్మపురి :** మహిళలతో అక్షరాస్యత పెంపుదలకు కృషి చేయాలని మండల విద్యాధికారిణి సీతామహాలక్ష్మి అన్నారు. వయోజన విద్యపథకంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహిళ అక్షరాస్యత పెంపుదల కార్యక్రమంపై మండలంలోని వివిధ శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలో అక్షరాస్యత పెంపుదల సామాజిక బాధ్యతగా గుర్తించాలని వయోజన విద్య పథకంలో భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ నెల 26లోపు నిరక్షరాస్యులైన మహిళలను 6వ తరగతి నుండి చదువు మానేసిన వారిని గుర్తించి నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, ఎపిఎం రమాదేవి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, వివోఏ, ఎస్‌హెచ్‌జి లీడర్లు, సిఆర్‌పిలు తదితరులు ఉన్నారు.

## లారీ బోల్తా : డ్రైవర్ క్లీనర్‌కు తీవ్రగాయాలు



**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడి డ్రైవర క్లీనర్ లకు తీవ్రగాయాలు వారిని 108 అంబులెన్స్‌లో జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. నిజామాబాద్ నుండి మం చిర్యాలకు ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీ ధర్మపురి మండలంలోని అకసాయిపల్లె గుట్టమలుపు వద్ద ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడింది. ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్, కండక్లర్లు శివనాగరాజు, దుర్గారావులను బయటకు తీయగా తీవ్రగాయాలు కావడంతోచికిత్స నిమిత్తంవారిని ఆంబులెన్స్‌లో పంపించారు.

## విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలు పెంచేందుకే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యను బోదించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి తెలిపారు. జిల్లా లో ఐదు రోజుల పాటు జరుగు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం లో ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి ఉపాధ్యాయులకు వృత్యంతరా శిక్షణ నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయు శిక్షణ తరగతులు పెద్దపల్లి జిల్లా ఫరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తో పాటు బాలికల పాఠశాల, రాఘువాపూర్ జిల్లా ఫరిషత్ పాఠశాల, గర్రెపల్లి జిల్లా ఫరిషత్ పాఠశాలల్లో ఈ శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అకాడమీక్ మనిటరింగ్ అధికారి పి ఎం షేక్, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, రాఘవాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాలుక హన్మంతు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, డి ఆర్ పి లు, సీ ఆర్ పి లు, ఎం ఐ ఎస్, సీ సీ వో తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ ;** వేసవి కాలం నేపథ్యంలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కాగజ్‌నగర్ ఎంపిడిఓ కోట ప్రసాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్నకు సూచించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని బురద గూడ గ్రామ పంచాయతీ నర్సరీని ఆయన మంగళవారం పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ప్రతీరోజు క్రమం తప్పకుండా నాలుగు పూటలు నీళ్లు పట్టించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న సంచులలో నారు కానీ విత్తనాలు కానీ సేకరించి వంద శాతం మొక్కలు ఉండే విధంగా చూసుకోవాలని, మొక్కల ఎదుగుదలకు సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. ఎంపిడిఓ వెంట ఎపిఓ చంద్రశేఖర్, కార్యదర్శి స్వప్న ఉన్నారు.

## ఇద్దరికి జైలుశిక్ష

**ప్రజాపక్షం / మాక్లూర్:** మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారా అయితే మీరు జైలుకి వెళ్లాల్సిందే అంటున్నారు మాక్లూర్ పోలీసు సిబ్బంది. నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు మాక్లూర్ మండల పరిధిలో ఇటీవలే మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. వీరిలో గంగాధర్ ముందువాసి పరమేశ్వర్ మామిడిపల్లి వాసి సంతోష్ ఇద్దరు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేషన్స్ ఆఫ్ సెకండ్ క్లాస్‌లో ఒకరికి రెండురోజులు, మరొకరికి మూడురోజుల జైలుశిక్ష విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినంగా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన యెడల అలాగే మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రజలకు హెచ్చరించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/మాక్లూర్ :**మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్‌లో పశువైద్య,పశుస ంవర్ధక శాఖ ఆద్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చారు. సుమారు 264 పశువులకు టీకాలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ దేవ్ పాండే, డాక్టర్ ఉమామహేశ్వర్, పశు వైద్య సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలి



**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని కోరుతూ భారీ వాహనాల రాకపోకలకు అనుమతితో పాటు, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలు లేకపోవడంతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, అత్యవసర వైద్య సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్లు కోడూరి చంద్రయ్య, కడార్ల నర్సయ్య, ఆంధ్ర పురుషోత్తం, దాసరి శ్రీనివాస్, ఐలవేణి రవి, గుడ్ల రాజన్న, షేక్ రియాసత్ అలీ, వర్తక సంఘం అధ్యక్షులు వొజ్జల వామన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

### వానాకాలం సాగుకు శాస్త్రీయ సూచనలు

**ప్రజాపక్షం/మంచిర్యాల:**వానాకాలం సాగుకు రైతులు శాస్త్రీయంగా సన్నద్ధం కావాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సూచించారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం సహకారంతో బుధవారం ఉదయం 8 గంటలకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా రైతులకు రానున్న వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని భూసార పరీక్షలు, సరైన పంటల ఎంపిక, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించనున్నారు. శాస్త్రీయ పద్ధతులు ద్వారా పంటల దిగుబడి, తద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం వంటి విషయాలపై రైతులకు పలు సూచనలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ పామ్ తదితర అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని, అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తల సమక్షంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/బోధన్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడతల వారిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తారని, అర్హులందరికీ గృహ లక్ష్మీ పథకం కింద ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు చేకూరేలా కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి, అమ్దాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ శంకర్, పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, వసంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బిజెపి పార్టీ బోధన్ మండల అధ్యక్షుడు సిర్ప సుదర్శన్ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందచేశారు. మంగళవారం అమ్దాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకు స్థాపన కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేను కలిసి శాలువాతో ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా సిర్ప సుదర్శన్ మాట్లాడుతూ.. నిరుపేదలు ఇండ్లు లేని వారు ఎల్3 ఇండ్లు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారులో నమోదు చేయబడ్డాయి. అలాంటి వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎల్ 1 స్థలం ఉండి ఇల్లు లేని వారుగా నమోదు చేయాలని కోరారు. గ్రామంలో నిర్మాణం అయి ఉన్న డబుల్ రూమ్‌లను పేదలకు పంపించాలని బిజెపి బోధన్ రూరల్ మ ండల శాఖ తరపున ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, శక్తి కేంద్రం ఇన్‌ఛార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొనా రు.

## ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :**నవయాన బుద్దిస్ట్ సొసైటీ, బుద్దిస్ట్ ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమ, బుద్ధ జయంతి వేడుకలు జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షుడు వామన్ మేశ్రం, తెలంగాణ సాంస్కృతిక శాఖ ఛైర్మన్ గద్దర్ కూతురు వెన్నెల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యువజన సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇత్వర్పేట్ లింగన్న, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యువజన సంఘం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొంతం మురళీదర్, అంబేడ్కర్ యువజన సంఘం ఆర్మూర్ మండల అధ్యక్షుడు పింజ సుదర్శన్, కార్యదర్శి కొంతం పూర్ణచందర్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం /కౌటాల :**కౌటాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగిల్ విండో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. తద్వారా మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ కూడా పొందవచ్చని ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ మనోహర్, సింగిల్ విండో చైర్మన్ మాంతయ్య, ఎంపిడిఓ రమేష్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు కుంచాల విజయ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మారుతి, ఎఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి మోతిరామ్, కవిరాజ్, తిరుపతి, తిరుపతి రావు, తిరుపతి గౌడ్, మధుకర్,

## నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరం



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :**వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ సహాయం వరంలా నిలుస్తోందని బిజెపి పట్టణ అధ్యక్షుడు కె. శివకుమార్ తెలిపారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ఎంఎల్ఏ డాక్టర్ పాల్వా యి హరీష్ బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని న్యూ కాలనీ, రిక్షా కాలనీ, కౌసర్ నగర్, నౌగాం బస్తి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను అందజేశామని తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ఈ సహాయం ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు విశ్వేశ్వర్ రావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి, కార్యకర్తలు రాహుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు చల్లటి మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం /కాగజ్‌నగర్:**ఎండలు మండిపోతున్న నేపథ్యంలో రైల్వే ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు రైల్వే యాత్ర సేవా సమితి మంగళవారం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసింది. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ రైళ్లలో ప్రయాణించే పిల్లలు, వృద్ధులు ఎండ వేడిమికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.కమలాదేవి బలదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన వాలంటీర్ లతా జోషి, లీలా పండిట్ మజ్జిగ తయారీలో ప్రత్యేకంగా సహకరించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిసిఐ కైలాష్, రైల్వే యాత్ర సేవా సమితి చైర్మన్ ప్రయాగ్ తివారీ, కోశాధికారి పురుషోత్తం ఝూవర్, పిఆర్ఓ పవన్ బల్దేవా, సభ్యులు అశోక్ లోయా, నంద్ కిషోర్ జోషి, కిషన్ లహోటి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన కెజిబివి నాన్ టీచింగ్, వర్కర్స్

**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :**మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాలు అమలు కోసం మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నామని టియుసిఐ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. మంగళవారం ప్రగతిశీల కెజిబివి నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయంలో ఎడి నాగజ్యోతికి ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో కెజిబివి, మోడల్ స్కూల్ నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొంటారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని, తక్షణమే కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, నాయకురాలు రాధా, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్‌కు చివరి గడువు 21

### డిగ్రీ అడ్మిషన్లకు దోస్త్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల కోసం తక్షణమే దోస్త్ ఫోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్ వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఔత్సాహిక విద్యార్థులు మే 21 లోగా దోస్త్ ఫోర్టల్‌లో తక్షణమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గిరిజన విద్యార్థినులు తమ కలాశాలను వెబ్‌సైట్‌లో ఎంపిక చేసుకోవాలని 29న తొలి అడ్మిషన్ల కళాశాలల కేటాయింపు జాబితా విడుదలవుతుందన్నారు. మే 30 నుండి జూన్ 6 వరకు అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎంసెట్ ఫలితాలు విడుదలైన దరిమిలా విద్యార్థినులు దోస్త్, రిజిస్ట్రేషన్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

## 20న సమ్మె నోటీసును అందజేసిన కార్మికులు



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**20న దేశ వ్యాప్త కేంద్ర కార్మిక సంఘాల ఉద్యోగ సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఐసిడిఎస్ పిడికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను బిజెపితీసుకొచ్చిందని, అందుకే సమ్మె చేయాల్సి వస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం బాధంతా వ్యాపారస్తుల కోసమే కార్పోరేట్ శక్తులకనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. నాలుగు కార్మిక కోడ్లను వ్యతిరేకిస్తూ తలపెట్టిన సమ్మె పోరాటాన్ని కార్మికుల విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కా॥ అర్చన, జయంతి మాల, అనిత, వనమాల, రాథోడ్ పుండాలిక్, అనంతరావు కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్‌పై అధికారుల కొరడా

### అనుమతులు లేని వెంచర్‌ను తొలగించిన నుడా అధికారులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ రెవెన్యూ పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామ శివారులో నూతనంగా వెలిసిన వెంచర్‌ను నుడా అధికారులు తొలగించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు మేరకు నుడా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. మంగళవారం పోలీస్ భద్రతతో నుడా అధికారులు వెంచర్ వద్దకు చేరుకొని అక్రమ వెంచర్ నిర్మాణాలను, రోడ్లనుజెసిబిలతో ధ్వంసం చేశారు. అనుమతులు లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని నుడా అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా వెంచర్ ఏర్పాటు చేసిన స్థలంలో నుంచి 33కెవి హైటెన్షన్ కరెంట్ తీగలు వెళ్లినా, తీగల కిందే రోడ్డును వేయడం కొసమెరుపు. హై తీగలు వెళ్లిన వెంచర్లో నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లభిస్తాయో అని ప్రజలు పేర్కొంటున్నారు.

## 14 ఏళ్ల సేవకు గుర్తింపు.. ఎంఎల్‌సి చొరవతో సత్కారం

**ప్రజాపక్షం /చింతలమనేపల్లి :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్‌కు ఎట్టకేలకు గుర్తింపు లభించింది. గత 14 సంవత్సరాలుగా సిర్పూర్ నియోజకవర్గంలో యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయన చేస్తున్న నిస్వార్థ సేవలను ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ గుర్తించారు. చింతలమనేపల్లి మండలం డబ్బా ఎక్స్ రోడ్ వద్ద కొమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై, తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క



చేతుల మీదుగా గుర్లే శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్వచ్ఛంద సంస్థలను, సమాజ సేవకులను గుర్తిస్తున్నామని తెలిపారు. యువత సమాజ సేవలో ముందుండాలని ఆమె పిలుపునిచ్చారు. తమ సేవలను గుర్తించి, తనను, యూత్ సభ్యులను ప్రోత్సహించేందుకు కృషి చేసిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్‌కు, మాజీ జడ్పీ చైర్మన్ సిడం గణపతికి గుర్లే శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పని స్థలాల్లో లైంగిక వేధింపులపై అవగాహన ముఖ్యం

### జిఎం దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం / మందమర్రి :**ప్రతి ఉద్యోగికి పని ప్రదేశంలో భద్రత, గౌరవం ఉండాలని, లైంగిక వేధింపులపై స్పందించేలా అంతర్గత కమిటీలు చురుగ్గా పని చేయాలని జనరల్ మేనేజర్ జి. దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల నుంచి హాజరైన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసిసి) సభ్యులకు దేవేందర్ రెడ్డి సందేశం ఇచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విశాఖ పట్నం నుంచి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ చెందిన న్యాయవాది వి. పార్వతీశం ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీగా విచ్చేసి లైంగిక వేధింపుల చట్టం, బాధితులు తీసుకోవలసిన చర్యలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పార్వతీశం మాట్లాడుతూ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురైన వారు అంతర్గత కమిటీ సభ్యులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళా ఉద్యోగులు ఆందోళన చెందకుండా, సురక్షితమైన వాతావరణంలో పనిచేసేందుకు కమిటీలు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విటిసి మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్, మూడు ఏరియాల నుంచి వచ్చిన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాపర్ కేబుల్ చోరీ యత్నం భగ్నం

### సెక్యూరిటీ సిబ్బందిని అభినందించిన జిఎం




**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**సింగరేణి వ్యాప్తంగా సంస్థల ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది అందిస్తున్న సేవలు అమోఘమని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ కొనియాడారు. ముఖ్యంగా ఇటీవల ఇందారం ఉపరితల గని చెక్‌పోస్ట్ సమీపంలో సుమారు రూ. 80 వేల విలువైన కాపర్ కేబుల్ దొంగతనానికి ప్రయత్నించిన వారిని పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది బి. వెంకటేష్, ఒ. తిరుపతి, శ్రీనివాస్, కొమ్మ బాపులను జిఎం మంగళవారం ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి ఆస్తిని కాపాడిన సెక్యూరిటీ గార్డుల పనితీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో సింగరేణి ఆస్తులను పరిరక్షించడంలో ముందుండాలని ఆయన సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది సరిహద్దుల్లో సైనికుల్లా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏరియాలోని సెక్యూరిటీ విభాగంలో నూతనంగా నిర్మించిన వేదికను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం సత్యనారాయణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఎస్‌కె. బాజీ సైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర రెడ్డి, డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఐఇడి (ఎస్ఇ) కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శంకరయ్య, ఇన్స్పెక్టర్లు రామి రెడ్డి, రాజన్న, ఇతర సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు యాక్సిడెంటల్ పాలసీలు




**ప్రజాపక్షం / ఆర్మూర్ :**నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మంచిర్యాల నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఇఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ సిఏ రాజశేఖర్‌కు ప్రెస్‌క్లబ్ భవనంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్, మాజీ గౌరవ అధ్యక్షుడు సత్పుతే శ్రీనివాస్ మాట్లాడుతూ సిఏ రాజశేఖర్ నవనాథపురం ప్రెస్‌క్లబ్ సభ్యులకు 35 మందికి సుమారు 70 వేల రూపాయలతో ప్రతి సభ్యుడికి ఎస్‌బిఐ బ్యాంకులో యాక్సిడెంటల్ పాలసీ 20 లక్షల రూపాయలు వర్తించేటట్టు చేయించడం చాలా గొప్ప విషయమని వారు కొనియాడారు. అలాగే టియుడబ్ల్యుజే ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ పార్దెమ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే జర్నలిస్టులకు సొంత డబ్బులతోని యాక్సిడెంటల్ పాలసీలు చేయించడం మొట్టమొదటి వ్యక్తి సిఏ రాజశేఖర్ అని వారు అభినందించారు. జర్నలిస్టుల సమస్యలను అర్థం చేసుకొని నేనున్నానంటూ ముందుకు వచ్చి పాలసీలు చేయించడం చాలా గొప్ప విషయమని వారు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఈఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ సిఏ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటు వార్తలు చేరవేస్తు ఎప్పటికప్పుడు వార్తల రూపంలో తెలియజేయడం గొప్ప విషయమని తనకు తోచిన సహాయాన్ని మీకు అందించానని వారు తెలిపారు. జర్నలిస్టులకు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటేశ్, ఫౌండేషన్ సైన్యం, నవనాథపురం ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆధార్ తరహా విశిష్ట గుర్తింపు కార్డు నమోదు తప్పనిసరి

**ప్రజాపక్షం/తాండూర్:**ప్రతి రైతు ఆధార్ కార్డు తరహాలో విశిష్ట గుర్తింపు కార్డు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి కె. సుష్మ సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి రైతు వేదిక వద్ద రైతు విశిష్ట గుర్తింపు కార్డుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారిణి సుష్మ మాట్లాడుతూ ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు రిజిస్టర్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పిఎం కిసాన్ వంటి పథకాల లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్‌లో 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. ప్రతి రైతు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో మండల వ్యవసాయ అధికారిణిని లేదా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శంకర్, ధనలక్ష్మి, వసుధ, పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఎడపల్లి ఎంపిడిఒ, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే తనిఖీ

ఎంపిడిఒ, ఎమ్మార్వో గైర్హాజరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్‌కు ఆదేశాలు

ప్రజల ఫిర్యాదులతో వెలుగులోకి అధికారుల అక్రమాలు





**ప్రజాపక్షం/ఎడపల్లి:**సమయపాలన పాటించని ఎంపిడిఒ, ఎమ్మార్వోలపై చర్య తీసుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సిఫార్సు చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్యాలయానికి సకాలంలో రావడం లేదని, సర్వేయర్ సైతం అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రజలు తనకు ఫిర్యాదులు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ విషయంపై ఫిర్యాదులు అందడంతో మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎంపిడిఒ, ఎమ్మార్వో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ, ఎమ్మార్వో కార్యాలయాల్లోకి వెళ్లిన ఎమ్మెల్యే హాజరు రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ఆ సమయంలో ఎంపిడిఒశంకర్, ఎమ్మార్వో దన్వాల్ సింగ్ లు గైర్హాజరు కావడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ.. సదరు శాఖల అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఒ, ఎమ్మార్వో కార్యాలయాల అధికారులు, సిబ్బందిపై తనకు ప్రజలు, రైతులు ఫిర్యాదులు చేశారని, ఈ వియమై తానే స్వయంగా తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ఎడపల్లి ఎంపిడిఒ, ఎమ్మార్వో విధిగా తమ విధులకు సకాలంలో హాజరు కావడం లేదనేది స్పష్టం అయ్యిందన్నారు. ఎంపిడిఒశంకర్ ప్రతిరోజు కార్యాలయానికి లేటుగా రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తీర్చే అధికారులు తమ తమ కార్యాలయాలకు ఆలస్యంగా వస్తే పనుల నిమిత్తం వచ్చే ప్రజల పరిస్థితి ఎలాగుంటుందో తమకు తెలుసునన్నారు. అంతేగాకుండా తహసీల్దార్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా పనులు కొనసాగుతున్నాయని, ఎన్ఎస్ఎఫ్ భూముల రిజిస్ట్రేషన్‌లు హోల్డింగ్‌లో ఉండగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. అలాగే కొందరు మధ్యవర్తుల ద్వారా ఎమ్మార్వో కార్యాలయంలో అక్రమాల తంతు కొనసాగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.

## 93.4 శాతం విద్యార్థులు హాజరు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :పాలిటెక్నిక్ అర్హత పరీక్ష 2025 మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 16 సెంటర్లలో అర్హత పరీక్ష నిర్వహించగా 6542 మంది విద్యార్థులకు గాను 6111 మంది విద్యార్థులు 93.4 శాతం హాజరయ్యారని తెలిపారు. అందులో బాలురు 93.9 శాతం కాగా బాలికలు 92.9 శాతం హాజరైనట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సీపీ సాయిచైతన్య నిషేధిత ఆదేశాలు జారీ చేశారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 16 బిఎన్ఎస్ఎస్ అమలు చేశారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 46 మందికి శిక్ష

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్:**నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో చట్టాలను అతిక్రమిస్తే కటకటాలు తప్పవని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య అన్నారు. మంగళవారం నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో మద్యంసేవించి వాహనం నడిపిన 46 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. పోలీసు స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వానిని మంగళవారం జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పరచగా వారికి నూర్జహాన్ బేగం స్పెషల్ జ్యూడిషియల్ 2వ క్లాస్ మేజిస్ట్రేట్ శిక్షలు విధించారు. వీరిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందికి జైలుశిక్ష, 22 మందికి జరిమానా విధించారు. ధర్పల్లి పిఎస్ పరిధిలోని కామారెడ్డికి చెందిన గడ్డం రవీందర్‌కు రెండురోజులు, నవీపేట్ పిఎస్ పరిధిలోని నవీపేట్‌కు చెందిన నేతికుంట మోహన్‌కు రెండురోజులు, నవీపేట్ పిఎస్ పరిధిలోని దర్యాపూర్‌కు చెందిన బిళ్ల రాకేష్‌కు రెండురోజులు, నవీపేట్ పిఎస్ పరిధిలోని మిట్టాపూర్‌కు చెందిన మేకల లక్ష్మ ణ్‌కు మూడురోజులు, నవీపేట్ పిఎస్ పరిధిలోని నాగేపూర్‌కు చెందిన చిన్నోళ్ల నిఖిల్‌రెడ్డికి ఒకరోజు జైలుశిక్ష, మాక్లూర్ పిఎస్ పరిధిలోని గంగరమందకు చెందిన అనుగు పరమేశ్వర్‌కు ఒకరోజు జైలుశిక్ష, మాక్లూర్ పిఎస్ పరిధిలోని మామిడిపల్లికి చెందిన కదం సంతోష్‌కు మూడు రోజులు జైలుశిక్ష, 4వ టౌన్ పిఎస్ పరిధిలోని గౌతంనగర్‌కు చెందిన కోపురి అర్జున్‌కు మూడు రోజులు, 4వ టౌన్ పరిదిలోని గౌతంనగర్‌కు చెందిన మారోజు రంజిత్‌కు ఒకరోజు జైలుశిక్ష, 1వ టౌన్ పరిధిలోని ముదిరాజ్ వీధికి చెందిన జి.బాలకృష్ణకు రెండురోజుల జైలుశిక్ష విధించారు. అలాగే 1వ టౌన్ పరిధిలోని దుబ్బకు చెందిన దారం సాగర్‌కు రెండురోజుల జైలుశిక్ష, ముగ్పాల్ పిఎస్ పరిధిలోని న్యాలకల్‌కు చెందిన బద్దోల్ల కృష్ణకు మూడురోజుల జైలుశిక్ష, ముగ్పాల్ పిఎస్ పరిధిలోని సిర్పూర్‌కు చెందిన దొడ్ల గంగాదర్‌కు మూడురోజుల జైలుశిక్ష విధించారు. సిరికొండ పిఎస్ పరిధిలోని సితాయిపేట్‌కు చెందిన చెప్యాల సుదర్శన్‌కు రెండురోజులు, సిరికొండ పిఎస్ పరిధిలోని కొండాపూర్‌కు చెందిన అన్నారం విజయేందర్‌కు రెండురోజులు, సిరికొండ పిఎస్ పరిధిలోని పెద్దవాల్గోట్‌కు చెందిన మలావత్ సాయిరాంకు రెండురోజుల జైలుశిక్ష విధించారు. సిరికొండ పిఎస్ పరిధిలోని గడ్కోల్‌కు చెందిన గాండ్ల బాలయ్యకు రెండురోజులు, సిరికొండ పిఎస్ పరిధిలోని గడ్కోల్‌కు చెందిన చంద్రకాంత్‌కు రెండురోజులు, జక్రాన్ పల్లి పిఎస్ పరిధిలోని కేశ్‌పల్లికి చెందిన బి. అఖిల్‌కు ఒకరోజు జైలుశిక్ష, కలిగోట్‌కు చెందిన కురాకుల ప్రవీణ్‌కు రెండురోజులు, డి.బి. తండాకు చెందిన ప్రవీణ్‌కు రెండురోజుల జైలుశిక్ష విధించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు, నిజామాబాద్ డివిజన్ ఎల్. రాజ వెంకట రెడ్డి, ఎస్‌హెచ్ఒసమంత తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల తూకంలో మోసం రైతుల ఆందోళన

కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన

అధికారులను పాఠశాల గదిలో నిర్బంధించిన అన్నదాతలు



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్** :రాష్ట్ర ప్రభుత్వం 41 కిలోలు నిర్ణయించిన తుకానికి బదులుగా అధికంగా తూకం వేస్తున్నారని ఆరోపిస్తూ రైతులు ఆందోళనకు దిగారు. నిర్మల్ జిల్లాలో ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నారు. అయితే కొనుగోలు కేంద్రంలో 41 కిలోల తూకం కంటే అదనంగా నాలుగు కిలోల ధాన్యాన్ని ఇష్టారాజ్యంగా తూకం వేస్తున్నారని మంగళవారం రైతులు నిర్వాహకులపై మండిపడ్డారు. 41 కిలోల సంచిలో 4 కిలోలు అదనంగా తూకం వేయటంతో గమనించిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆందోళన చేపట్టి కొనుగోలు కేంద్రం వద్దనున్న పాఠశాల గదిలో పిఏసిఎస్ సిఇఒఆశన్న నిర్వాహకులు సాయికుమార్‌లను నిర్బంధించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఆరుంగాలం కష్టపడి ధాన్యం పండిస్తే తూకంలో మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు తూకంలో మోసం దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఎక్కడ లేని విధంగా హమాలీ ఛార్జీలు పెంచి క్వింటాలుకు రూ. 40 లు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు అధికారులు, నిర్వాహకులను ఫోన్‌లో సంప్రదిస్తే దాటవేత మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే న్యాయం చేయాలని పిఏసిఎస్‌సిఇఒ, చైర్మన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూస్తామని సిఇఒ, నిర్వాహకులు రైతులకు లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వటంతో అధికారులను గది నుండి విడుదల చేశారు. అయితే కొనుగోలు కేంద్రం వద్ద రైతులు, బిఆర్ఎస్, అధికార కాంగ్రెస్ నాయకులు పరస్పర ఆరోపణలతో కేంద్రం వద్ద కాసేపు ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడింది. తూకంలో జరిగిన వ్యత్యాసం, ఉద్రిక్తత వాతావరణం పట్ల సంబంధిత జిల్లా అధికారులకు పోలీసులకు రైతులు సమాచారమందించగా పోలీసులు డిసిఒ పాపయ్య గ్రామంలోని కొనుగోలు



కేంద్రానికి చేరుకుని పరిస్థితిని సద్దుమనిగేలా చేశారు. తూకం విషయంలో మళ్లీ పునరావృతం కాకుండా 41 కిలోలకే ధాన్యం తూకం వేసేందుకుడిసిఒ పాపయ్య నిర్వాహకులను ఆదేశించారు. నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని రెండు రోజుల్లో చర్యలు చేపడుతామన్నారు.

## పౌరరక్షణ వలంటీర్లుగా యువత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, ఎంవై భారత్ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లుగా నమోదు చేసుకోవటానికి దేశ వ్యాప్తంగా ఉత్సాహం కలిగిన యువతను సమీకరిస్తోందని జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్ కోరారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు, సంక్షోభ సమయాల్లో జాతీయ దేశవ్యాప్త పిలుపు ఒక సమిష్టి ప్రయత్నంలో భాగమని, ప్రకృతి వైఫరీత్యాలు, ప్రమాదాలు, ప్రజా అత్యవసర పరిస్థితులు, ఇతర ఊహించని పరిస్థితులలో పౌర పరిపాలనను పూర్తి చేయగల బాగా శిక్షణ పొందిన ప్రతిస్పందించే స్థితిస్థాపక స్వచ్ఛంద దళాన్ని నిర్మించటం ఈ ఉద్దేశ్యం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు ఉద్భవిస్తున్న భద్రతా సమస్యల దృష్ట్యా బలమైన కమ్యూనిటీ ఆధారిత ప్రతి స్పందన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం పెరుగుతుందని, విస్తృత శ్రేణి సేవల ద్వారా స్థానిక అధికారులకు మద్దతునివ్వటం ద్వారా పౌర రక్షణ వాలంటీర్లు ఈ విషయంలో కీలకపాత్ర పోషిస్తారని వీటిని రెస్క్యూ తరలింపు కార్యకలాపాలు, ప్రథమ చికిత్స అత్యవసర సంరక్షణ, ట్రాఫిక్ నిర్వహణ, జనసమూహ నియంత్రణ, ప్రజాభద్రత విపత్తు ప్రతిస్పందన పునరావాస ప్రయత్నాలలో సహాయం చేయడం ఉన్నాయన్నారు. సన్నద్ధమైన శిక్షణ పొందిన పౌరదళం ప్రాముఖ్యత గతంలో కంటే ఎక్కువగా ఉందని, ఈ జాతీయ లక్ష్యానికి తోడ్పడటానికి ఎంవై భారత్ కట్టుబడి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళమైనది అధికారిక ఎంవై భారత్ పోర్టల్ ద్వారా అందుబాటులో ఉంటుంది. ఆసక్తి గల యువత జాతీయ లక్ష్యం కోసం సమీకరించాలని యువతకు ఇది ఒక స్పష్టమైన పిలుపు అని మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ కోరారు.

## హనుమాన్ మాల ధారణ స్వాముల ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/గణపురం:గణపురం మండల కేంద్రం లోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం వైశాఖ బహుళ పాడ్యమి సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు మునునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా గణపురం మండల కేంద్రానికి చెంది న హనుమాన్ మాల ధారణ స్వాములు ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, చందనాభిషేకం నిర్వహించి స్వామివారిని తమలపాకుల తో రకరకాల పూలతో పండ్లతో ప్రత్యేక అలంకర ణ నిర్వహించడం జరిగింది. స్వాములు రామ నామ స్మరణతో ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. హనుమత్ మాలధారణ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గమ్మ తల్లి పండుగ

ప్రజాపక్షం/తొర్రూరు : మండలంలోని టీక్యా తండా, ఎర్రసోమ్లాతండాలో దుర్గమ్మ తల్లి పండుగను వైభవంగా నిర్వహించారు. గుగులోతు శంకర్ నివాసంలో బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో గిరిజనులు ఎంతో ఉత్సాహంగా, సాంప్రదాయంగా జరుపుకునే పండుగ దుర్గమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ , నాయకులులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఝాన్సీరెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/తొర్రూరు : మండలంలోని చెర్ల పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త పైండ్ల కేశమల్లు, చీకటాయ పాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడకండి వెంకటయ్య, వడిచర్ల సోమ రాములు ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వారి కుటుంబానికి అందే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ , మ హిళ మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నా రు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

ప్రజాపక్షం/గణపురం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చెల్పూరులో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చిన రెండు వందల మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో శిక్షణను పొందుకొని, మన జిల్లాలోని విద్యార్థినీ విద్యార్థులకు అభ్యసన ఫలితాలు పూర్తిస్థాయిలో వచ్చేటట్లుగా బోధించి మన జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు ఈ శిక్షణ కార్యక్రమంలో 104 ఆంగ్ల ఉపాధ్యాయులు, 92 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, కోర్సు డైరెక్టర్లుగా సిఎంఓ రమేష్, కోర్సు డైరెక్టర్ ప్రధానోపాధ్యాయుడు కొలువుల అశోక్, డిఆర్పిలుగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి



ప్రజాపక్షం/గణపురం;గణపురం మండలంలోని చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించి దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మంగళవారం ఘనపురం తహసీల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత భూమి కబ్జాపై కలెక్టర్ తహసీల్దార్ లకు ఫిర్యాదు చేయగా సోమవారం రెవిన్యూ అధికారులు ఆ భూమిలో నిర్మాణాలను తొలగించే క్రమంలో కొందరు అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని అందువల్లే అధికారులు వెనుకడుగు వేశారని నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇండ్లను తొలగించే క్రమంలో ఎవరు అడ్డుపడ్డారు ఎందుకు నిలిపివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత నెల 21 న కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కి, ఫిర్యాదు చేశామని ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ భూమిలో కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ నిరుపేదలైన దళిత కుటుంబాల పొట్టన కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేద ప్రజలకు పంచాలని, చెల్పూర్ దళిత కుటుంబాలు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన వినతి పత్రాన్ని పక్క దారి పట్టించిన కొంతమంది అధికారులు ప్రభుత్వం భూమిని కాపాడవలసిన వారే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో అధికారులకు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. మా తాతలు తండ్రుల నుండి మాధవరావు పల్లి సమీపంలోని భూమిలో గతం నుండి సాగు చేసుకునే వారమని సంవత్సరం క్రితం 140 కుటుంబాలు మాధవరావుపల్లి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు వచ్చి తొలగించారని కానీ చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకునే నాధుడే లేరా అని, దళిత కుటుంబాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి దళిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను వెంటనే తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

## నేడు పనికరలో ఫార్మర్ రిజిస్ట్రేషన్

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర లో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు చేస్తున్నామని ఉదయం 8 గంటల నుండి రైతులకు వ్యవసాయ శాఖ అధికారులం అందుబాటులో ఉండనున్నామని వ్యవసాయ విస్తరణ అధికారి వసంత తెలిపారు. రైతు గుర్తింపు పొందడం కోసం పట్టాదారు పాసు బుక్, ఆధార్ కార్డు, జిరాక్స్ కాఫీలతో పాటు ఆధార్ కార్డుతో లింకు ఉన్న ఫోన్ నెంబర్ ను తీసుకొని రావాలని ఆమె తెలిపారు.

## ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన, జలాభిషేకం



ప్రజాపక్షం/వర్ధన్నపేట:హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నూతన ఎల్లమ్మ ఆలయంలో శ్రీ ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మంగళవారం రెండవ రోజు శ్రీ ఎల్లమ్మ విగ్రహానికి, గణపతి విగ్రహానికి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను ఊరేగించి, జలాభిషేకం చేయడం జరిగింది, ప్రాతఃపాసన, వాస్తు పూజన, వాస్తు శాంతి, పర్యగ్నికరణ, లక్షణోద్ధారణ, జలాధివాసన, బింబ శుద్ధి, ధాన్యాధివాసన, కళానాహన, శాంతి హవన, పంచావరణ స్థాపన, తత్వత్రయ మూలమంత్ర హవన, నీరాజన, మన్త్ర పుష్ప సమర్పణ, నిత్యబలిహరణ, తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్ దేవాలయ నిర్మాణ దాత శ్రీ పర్వ సర్వేశ్వర్ రావు యాదవ్ కుటుంబ సభ్యులు ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్, జోషి, అర్చక సిబ్బంది పాల్గొన్నారు. కోమల్లపెల్లి సంపత్ కుమార్ రుత్విక బృందం పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 సాధించిన నవీన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే గండ్ర సత్తన్న

ప్రజాపక్షం/గణపురం:గణపురం మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన దానం నవీన్ కుమార్. గ్రూప్ 1 లో 28 వ ర్యాంకు సాధించగా ఆ యువకున్ని మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సన్మానించారు. కొండాపురం గ్రామానికి చెందిన దానం సమ్మయ్య. రమ. దంపతుల కుమారుడు నవీన్ కుమార్ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. బీటెక్ పూర్తి చేసిన నవీన్ కుమార్ గ్రూప్ 1 లో స్టేట్ 28 ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఒక పల్లెటూరులో జన్మించిన నవీన్ డి.ఎస్.పి అయ్యే అవకాశం ఉందన్నారు. నవీన్ ఆయన తల్లిదండ్రులను ఎమ్మెల్యే సన్మానించారు.

## కాళేశ్వర పుష్కరాలకు భారీగా

ప్రజాపక్షం/టేకుమట్ల:ఈనెల 15 నుండి 25 వరకు దక్షిణ కాశీగా పిలువబడే భూపాలపల్లి జిల్లా మాదాపూర్ మండలం కాళేశ్వరం లోనీ త్రివేణి సంఘంలో జరిగే సరస్వతి పుష్కరాలకు పుష్కరాలకు మండలం లోని ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లి పుణ్యస్థానాలు ఆచరించాలని విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మండలం కేంద్రంలో మాట్లాడుతూ, స్వస్తిశ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం వైశాఖమాసం తేదీ 15.05.2025 గురువారం రోజున ఉదయం 5:45 నిమిషాలకు సరస్వతీ పుష్కరాలు ప్రారంభం అవుతున్నాయి. 26, 2025 వరకు పుష్కర స్నానాలు ఆచరించవచ్చు. సరస్వతీ పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి పుష్కరాలు, త్రివేణి సంగమంగా పిలవబడే, గోదావరి, ప్రాణహిత, సరస్వతి అంతర్వాహిని త్రివేణి సంగమం. ఈ సరస్వతీ పుష్కరాలలో సరిగంగా స్నానాలు, చేసి సనాతన ధర్మాలను పాటించే విధంగా పితృదేవతా తర్పణాలు, నదీ పూజలు, ప్రాయశ్చితాలు, పిండ ప్రదానాలు, చేయవచ్చును. అదే విధంగా స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించి స్వామి వారి అనుగ్రహం పొందాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

## పుష్కరాల్లో నిరంతరం వైద్య సేవలు అందించాలి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రేపటి నుండి ప్రారంభం కానున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ రవీంద్ర నాయక్ మంగళవారం క్షేత్రాన్ని సందర్శించి వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఆరోగ్య శిబిరాలు, ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్,మందుల ఏర్పాటు మొదలగునవి పరిశీలించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు కోర్ కమిటీ మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుష్కరాల సమయంలో సిబ్బంది విధిగా ప్రజలకు అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట డిఎం హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ పిఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, సందీప్, ఎంఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## భజన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం



ప్రజాపక్షం/గణపురం:గణపురం మండలంలోని చెల్పూర్ రామాలయం లో సోమవారం రాత్రి జరిగిన భజన పోటీలు, భజన కళాకారుల సంఘము అధ్యక్షులు జెట్టి కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలో, గె లు పొందిన భజన కళాకారులకు బహుమతులు ప్రదానం చేశారు ప్రథమ బహుమతి పులిగిల్ల, గొర్లవేడు ద్వితీయ, తృతీయ జాదల్ పేట, నాలుగవ మెట్ పల్లి (మహిళా భజన బృందం) ఐదవ బహుమతి కొత్త పల్లి, ఆరవ అంబటి పల్లి, ఏడవ రేగొండ, ఎనిమిదవ, నైన్ పాక, తొమ్మిదవ బహుమతి, సుల్తాన్ పూర్, భజన బృందలు నిలిచాయి. ఈ కార్యక్రమం లో రామాలయ చైర్మెన్,హనుమత్ రావు, శివాలయ చైర్మెన్, రాందాస్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ కావాటి రజిత రవీందర్, తీగల, శ్రీకాంత్, భైరగాని తిరుపతి, దాసరి సంపత్, ఎండి హిమాం, గుండారపు సాయి తదితరులు పాల్గొన్నారు.